క్లుప్తంగా

ఉచిత శిక్షణ ప్రారంభం

జనగామ: పట్టణంలోని వీవర్స్ కాలనీలో శుక్రవారం వీవర్స్ సర్వీసు సెంటర్ ఆధ్వర్యంలో చేపట్టిన సమర్థ్ ఉచిత శిక్షణ సెంటర్‌ను కౌన్సిలర్ గుర్రం భూలక్ష్మి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 45 రోజుల పాటు చేనేతపై ఉచిత శిక్షణ నిర్వహించడం జరుగుతుందన్నారు. శిక్షణ కార్మికులకు స్టైఫండ్ ఇస్తారన్నారు. వీవర్స్ సర్వీస్ సెంటర్ అధికారి శ్రీనివాసులు, చేనేత సహకార సంఘం అధ్యక్షులు గుర్రం నాగరాజు, పాల్గొన్నారు.

ఎక్స్‌గ్రేషియా అందజేత

కొడకండ్ల : మండలంలోని నర్సింగాపురం గ్రామానికి చెందిన గీత కార్మికుడు సుధగాని యాదగిరి కొద్ది రోజుల క్రితం తాటిచెట్టుపై నుంచి పడి పడగా గాయాలయ్యాయి. కల్లుగీత కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్‌గౌడ్ సహకారంతో తక్షణసాయం కింద మంజూరైన రూ.15 వేలను శుక్రవారం బాధిత కుటుంబానికి సర్పంచ్ దండెంపల్లి శ్రీలత, బీఆర్‌ఎస్ యూత్ అధ్యక్షుడు దేశగాని సతీష్‌గౌడ్‌లు అందజేశారు. ఉపసర్పంచ్ శ్రీనివాస్, వెంకన్న, నాగన్న, సతీష్‌గౌడ్, కొండయ్య, సోమనర్సయ్య, నాగయ్య, రాములు, వినోద్ ఉన్నారు.

బాధ్యతల స్వీకరణ

కొడకండ్ల : మండలానికి నూతనంగా నియామకమైన ఎంపీడీఓ పరవస్తు నాగేశ్వాద్రిసూరి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ మండల అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. మండల కేంద్రంలో జరుగుతున్న హరితహారం అవెన్యూ ప్లాంటేషన్ పనులను ఏపీఓ కుమారస్వామి, కార్యదర్శి శ్రీనివాస్‌తో కలిసి ఎంపీడీఓ పరిశీలించారు.

కుమార్‌కు డాక్టరేట్



నర్మెట: మండలంలోని హన్మంతాపూర్‌కు చెందిన కుమార్ రాగుల గణితశాస్త్రంలో డాక్టరేట్ పొందాడు. న్యూమరికల్ మెథడ్స్ ఫర్ ఏ క్లాస్ ఆఫ్ సింగులర్లీ పట్టర్బుడ్ డిఫరెన్సియల్ డిఫరెన్స్ ఈక్వేషన్స్ అనే అంశంపై మ్యాథమెటిక్స్ విభాగం సహాయ ఆచార్యులు డాక్టర్ జీబీఎస్‌ఎల్ సౌజన్య పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేశారు. కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ పి.మల్లారెడ్డి శుక్రవారం డాక్టరేట్ ప్రకటించినట్లు కుమార్ తెలిపారు. బాసర ట్రిబుల్ ఐటీలో ప్రస్తుతం అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న కుమార్ అంతర్జాతీయ సదస్సుల్లో ఆరు పరిశోధనా పత్రాలు సమర్పించారు.

కుంకుమార్చన

జనగామ: పట్టణంలోని వైశ్యభవన్‌లో కొలువుదీరిన శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి, శ్రీ నగరేశ్వర సీతారామచంద్రస్వామి ఆలయంలో శుక్రవారం సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, మహాన్నదాన కార్యక్రమం నిర్వహించారు.


'ఆజాద్ రావణ్‌పై కాల్పులను ఖండిస్తున్నాం'

లింగాలఘణపురం: ఉత్తరప్రదేశ్‌లోని సహారా ప్రాంతంలో బీమ్ ఆర్మీ చంద్రశేఖర్ ఆజాద్ రావణ్ కారుపై వెనుక నుంచి గుర్తుతెలియని వ్యక్తులు కాల్పులు జరపడాన్ని ఖండిస్తున్నామని వీహెచ్‌పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డం అంజయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని కుందారంలో బీమ్ ఆర్మీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

బోరు మోటారు ప్రారంభం

తరిగొప్పుల: స్థానిక అంబేడ్కర్ కమ్యూనిటీ భవనం సమీపంలో మండల పరిషత్ నిధులతో వేయించి బోర్‌వెల్‌లో బిగించిన మోటారును బీఆర్‌ఎస్ మండల నాయకులు శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ దామెర ప్రభుదాస్, పింగిళి జగన్మోహన్‌రెడ్డి, ఎంపీటీసీ అర్జుల మధుసూదన్‌రెడ్డి, సుదర్శన్ గౌడ్, రామరాజు, వెంకట్‌రెడ్డి, రాజేశ్వర్‌గౌడ్, పోషయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఫ్రీజర్ అందజేత



రఘునాథపల్లి: మండల కేంద్రానికి చెందిన లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కూరెళ్ల పెద్ద ఉపేందర్ గుప్తా అతడి తల్లిదండ్రులు కూరెళ్ల రంగయ్య -వెంకటమ్మ స్మారకార్థం స్థానిక లయన్స్ క్లబ్‌కు డెడ్ బాడీ ఫ్రీజర్ (పార్థివదేహం భద్రపరుచు యంత్రం)ను అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్ పూర్వ జోన్ చైర్మన్ శ్రీకాంత్ మాట్లాడుతూ ఏడాది పాటు లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా ఉపేందర్‌గుప్తా ముమ్మరంగా చేపట్టిన సేవా కార్యక్రమాలు అద్భుతమన్నారు. పదవీకాలం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా లయన్స్ క్లబ్‌కు ఫ్రీజర్ అందజేసి సేవాదృక్పథాన్ని చాటుకున్నారని కొనియాడారు. సీనియర్ శంకరయ్య, శంకర్‌రెడ్డి, రాజేందర్, వేదకుమార్, శ్రీనివాస్‌రెడ్డి, ప్రదీప్ కుమార్, రాజు, శ్రీనివాస్, కృష్ణకుమార్ పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

స్టేషన్‌ఘన్‌పూర్: రాష్ట్ర వ్యాప్తంగా గ్రూప్–4 పరీక్ష శనివారం జరుగనుండగా డివిజన్ కేంద్రంలోని పరీక్ష కేంద్రాలను కలెక్టర్ సీహెచ్.శివలింగయ్య శుక్రవారం సాయంత్రం పరిశీలించారు. పరీక్ష కేంద్రాలలో సరైన సౌకర్యాలు ఉన్నాయా, ఏర్పాట్లు పూర్తయ్యాయా తదితర అంశాలను పరిశీలించారు. ఏర్పాట్లు సజావుగా చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా అన్ని సెంటర్లలో ఏర్పాట్లను పూర్తి చేసినట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా మొత్తం 29 సెంటర్లకు ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలో 7 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలి పారు. ఘన్‌పూర్‌లో మొత్తం 2054 మందికి ఏడు పరీక్ష కేంద్రాలను కేటాయించారన్నారు. పరీక్ష రెండు పేపర్లు ఉంటాయన్నారు. ఉదయం 10 గంటల నుంచి 12.30 గంటలకు వరకు, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్ష ఉంటుందన్నారు. అభ్యర్థులు అరగంట ముందుగా పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు.



ఘన్‌పూర్ పాలిటెక్నిక్ కళాశాల సెంటర్‌లో ఏర్పాట్లు పరిశీలిస్తున్న కలెక్టర్ శివలింగయ్య

ఆయన వెంట ఆర్‌డీఓ కృష్ణవేణి, తహసీల్దార్లు పూల్‌సింగ్‌చౌహాన్, దేవాసింగ్, ఆర్‌ఐ అర్జున్ తదితరులున్నారు.

బచ్చన్నపేట : మండల కేంద్రంలోని పలు పాఠశాలల్లో శనివారం నిర్వహించే గ్రూప్–4 పరీక్షలకు అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేశామని పాఠశాలల



బచ్చన్నపేట : బిషప్ తుమ్మబాల పాఠశాలలో నంబర్లను పరిశీలిస్తున్న ప్రిన్సిపాల్ జోసఫ్

ప్రిన్సిపాల్స్ తాటికొండ జోసఫ్, కర్ల కృష్ణవేణి, భాస్కరుని సుమలత తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ బిషప్ తుమ్మబాల పాఠశాలలో 360 మంది, వాణి, ఆదర్శ పాఠశాలలో 288 మంది విద్యార్థుల చొప్పున పరీక్షలు రాస్తున్నట్లు వారు తెలిఆపరు. పరీక్షా కేంద్రాలను నర్మెట సీఐ నాగబాబు, తహసీల్దార్ గంగాభవాని, ఎస్సై శ్రవణ్‌కుమార్‌లు పరిశీలించారు.

'కొమ్మూరి.. నీచరాజకీయాలు మానుకో'

నర్మెట: కుటుంబాల్లో చిచ్చుపెట్టే నీచరాజకీయాలను మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మానుకుంటే మంచిదని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు చింతకింది సురేష్, పార్టీ ఉమ్మడి మండలాల కన్వీనర్ పెద్ది రాజిరెడ్డి, ఎంపీపీ తేజావత్ గోవర్ధన్ అన్నారు. స్థానికంగా శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాజకీయాలు ప్రజా సంక్షేమానికి, సమాజ శ్రేయస్సుకు దోహదపడాలని, పదవులు శాశ్వతం కాదని, కుటుంబ సభ్యులను అడ్డంపెట్టుకుని నీచంగా ప్రవర్తిస్తే ప్రజల చేతిలో ఓటమి తప్పదని హితవు పలికారు. అభివృద్ధికి మారుపేరైన ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డితో ప్రజాక్షేత్రంలో పోటీపడలేక ఆయన కూతురుని రెచ్చగొట్టడం హేయమైన చర్య అన్నారు. పూటకో పార్టీ మారే కొమ్మూరిని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మంకెన ఆగిరెడ్డి, చేర్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ బావండ్ల పల్లి రాజు, పార్టీ ప్రధాన కార్యదర్శి కంతి రాజలింగం, మాజీ అధ్యక్షుడు నీరటి సుధాకర్, గ్రామ శాఖ అధ్యక్షుడు నక్కల రవి, సీనియర్ నాయకులు ముక్కెర రామస్వామి, నర్సయ్య, బాలయ్య, రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాక్షేత్రంలో పోటీకి రావాలి

తరిగొప్పుల: ఆడబిడ్డను అడ్డుపెట్టుకొని అసత్య



నర్మెట : సమావేశంలో మాట్లాడుతున్న సురేష్

ప్రచారాలు చేసే నీచ రాజకీయాలు మానుకో వాలని దమ్ముంటే ప్రజా క్షేత్రంలో ఎమ్మెల్యే ముత్తిరెడ్డిపై మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి పోటీకి రావాలిని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పింగిళి జగన్మోహన్‌రెడ్డి, జిల్లా నాయకులు జొన్నగోని సుదర్శన్ గౌడ్ సవాల్ విసిరారు. అధికార ప్రతినిధి చిలువేరు లింగం అధ్యక్షతన శుక్రవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. కొమ్మూరి మారని పార్టీ ఏదైనా ఉందా అంటే అది ఒక సీపీఎం పార్టీ ఒక్కటేనన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ దామెర ప్రభుదాస్, ముద్దసాని వెంకట్‌రెడ్డి,అర్జుల మదుసూదన్‌రెడ్డి,జొన్నగోని సుదర్శన్‌గౌడ్, జుంలాల్‌నాయక్, వంగ రామరాజు, రాజేశ్వర్‌గౌడ్, పోషయ్య గౌడ్,బూస యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి సహకరించాలి

బచ్చన్నపేట : మండలంలోని బండనాగారంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ దుర్గామాత దేవాలయ నిర్మాణానికి దాతలు సహకరించాలని ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్, సర్పంచ్ శివరాత్రి కవితరాజనర్సు అన్నారు. శుక్రవారం గ్రామంలో ఇంటింటికీ తిరిగి పలువురి వద్ద డబ్బులను వసూలు చేశారు. కార్యక్రమంలో నాయకులు రాపెల్లి చక్రపాణి, బత్తిని రవి, పరుశరాములు, సాయిబాబ, బూస రాజు బిక్షపతి, నర్సింహులు, ప్రశాంత్, బలరాములు, తదితరులు పాల్గొన్నారు.

సేవలు అభినందనీయం

పాలకుర్తి టౌన్: శ్రీ సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి దేవాలయ ప్రధాన అర్చకులు దేవగిరి రామన్న చేసిన సేవలు అభినందనీయమని ఈఓ లక్ష్మీప్రసన్న అన్నారు. శుక్రవారం రామన్న ఉద్యోగ విరమణ కార్యక్రమంలో ఈఓ, ఆలయ చైర్మన్ వెనుకదాసుల రాంచంద్రయ్య శర్మ పాల్గొని మాట్లాడుతూ రామన్న ఆలయ అభివృద్ధికి కంకణ బద్దులై నిలిచారని అన్నారు. కార్యక్రమంలో యాకాంతరావు, ప్రజా ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు తోడ్పాటు

దేవరుప్పుల : మండలంలోని అప్పిరెడ్డిపల్లె ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన 55 మంది విద్యార్థులకు ఉపాధ్యాయురాలు ఎం.అరుణజ్యోతి మధ్యాహ్న భోజనం కోసం స్టీల్‌ప్లేట్లు, స్టేషనరీ సామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే బడిఈడు పిల్లల్ని అందరినీ విధిగా బడిలో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం బీకో జీనాయక్, ఉపాధ్యాయులు ఎస్‌ఎంసీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

జగన్ పాలన చూసి నేర్చుకోవాలి

జఫర్‌గఢ్: పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ పాఠశాలలను మెరుగ్గా తీర్చిదిద్ది అన్ని సౌకర్యాలు కల్పించిన వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలన చూసి ఇక్కడి పాలకులు నేర్చుకోవాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ బొల్లెపల్లి కృష్ణ పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శ్రమదానం కార్యక్రమాన్ని శుక్రవారం చేపట్టారు. తొలుత పాఠశాలలో నెలకొన్న సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి అధ్వాన్నస్థితిలో ఉన్నాయన్నారు. బీఆర్‌ఎస్ పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొందన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బేతి జైపాల్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ పి సదయ్యగౌడ్, నాయకులు తూటి నరసింహారెడ్డి, సంపత్, మంచోజు యాదగిరి, మామిడి శీనయ్య, ఎండి అబీబ్‌ఖాన్, దుద్దుల కొంరెల్లి,



పాఠశాలలో శ్రమదానం చేస్తున్న డాక్టర్ కృష్ణ

బోరిగం కొంరెల్లి, సోమయ్య పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు పెన్నులు, పెన్సిళ్లతో పాటు తదితర వస్తువులకు కృష్ణ విద్యార్థులకు అందజేశారు. అనంతరం జఫర్‌గఢ్ శివారు వడ్డెగూడెంలో ఇటీవల మృతి చెందిన బల్లెపు ఉపేంద్రమ్మ కుటుంబాన్ని కృష్ణ పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు.

మెట్ట పద్ధతితో అధిక దిగుబడి

బచ్చన్నపేట : వ్యవసాయంలో ప్రస్తుతం కూలీల కొరత ఎక్కువగా వేధిస్తుందని అందుకే మెట్ట పద్ధతిలో సాగుచేసి అధిక దిగుబడులను అన్నదాతలు పొందాలని మండల వ్యవసాయ అధికారి విద్యాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని తమ్మడపల్లిలో పాలబిందెల రవి వ్యవసాయ క్షేత్రంలో మెట్ట పద్ధతిలో వరి పంటను సాగు చేస్తుండగా పలువురు అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ ఈ పద్ధతిలో తక్కువ నీరు, విత్తనాలు, పెట్టుబడి కూడా తగ్గుతుందన్నారు. నీటి లభ్యత తక్కువగా ఉన్నప్పుడు వర్షాధార పంటగా ఈ పద్ధతి అనుకూలమన్నారు. మెట్ట సాగు పద్ధతిలో వరి సాగును డ్రమ్ సీడర్‌లో, వెద జల్లే పద్ధతిలో



సాగు పద్ధతిని పరిశీలిస్తున్న ఏఓ విద్యాకర్‌రెడ్డి

సేద్యం చేయవచ్చన్నారు. సమయానుకూలంగా మెట్ట పద్ధతిలో సేద్యం చేస్తే ఆశించిన తీరులో దిగుబడి పొందవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో విస్తరణాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మేరు కులస్తులకు ప్రాధాన్యం ఇవ్వాలి

స్టేషన్‌ఘన్‌పూర్/జఫర్‌గఢ్/లింగాలఘణపురం: రాష్ట్ర ప్రభుత్వం చేతి వృత్తిదారులకు బీసీ సబ్సిడీ లోన్ పేరిట అందించనున్న రూ.లక్ష లోన్‌ల విషయంలో మేరు కులస్తులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆ సంఘం జిల్లా అడ్‌హాక్ కమిటీ కన్వీనర్ రాపర్తి సుధాకర్ కోరారు. ఘన్‌పూర్ నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన మేరు కుల సంఘం మండల అధ్యక్షులు కొండ రమేశ్, కీర్తి సురేష్, కార్యదర్శులతో కలిసి స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యకు శుక్రవారం వినతిపత్రం అందించారు.



జఫర్‌గఢ్ : ఎమ్మెల్యే రాజయ్యకు వినతిపత్రం అందజేస్తున్న మేరు సంఘం నాయకులు

మూఢనమ్మకాలను తొలగించాలి

నర్మెట: యువత దేశానికి వెన్నెముక లాంటిదని చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించి మూఢనమ్మకాలను కూకటివేళ్లతో తొలగించాలని తహసీల్దార్ పారునంది శ్రీనివాస్ తెలిపారు. పొరహక్కుల దినోత్సవం సందర్భంగా మండలంలోని మచ్చుపహాడ్‌లో సర్పంచ్ రామిని శివరాజ్ అధ్యక్షతన శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అక్షరాస్యతతో అంటరానితనం, కులవివక్షత సంకెళ్లను తెంచివేయాలని సహపంక్తి భోజనాలతో సమాజ శ్రేయస్సును పెంపొందించాలని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొంపెల్లి అంబేద్కర్, ఆర్‌ఐ సాయిబాబా, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సునితాదేవి, ఏఈఓ కమటం భవాని, పీసీ శ్రీధర్, ఉపసర్పంచ్ కొంపెల్లి రాజు, తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే సీఎం లక్ష్యం

బచ్చన్నపేట : సీఎం కేసీఆర్ పేదల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నారని రైతుబంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఇర్రి రమణారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పలు గ్రామాల లబ్ధిదారులకు మంజూరైనన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదలకు పెద్ద జబ్బులు వస్తే కార్పొరేట్ ఆసుపత్రులో వైద్యం చేయించుకోవడానికి సీఎం ఆర్థిక సాయాన్ని అందిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బొడిగం చెంద్రారెడ్డి, సర్పంచ్‌లు వడ్డెపల్లి మల్లారెడ్డి, కోనేటి స్వామి, మాసపేట రవీందర్‌రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు షబ్బీర్,



సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందిస్తున్న రమణారెడ్డి

నాయకులు బావండ్ల కృష్ణంరాజు, కంసాని మహేందర్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, శివరాత్రి రాజనర్సు, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

స్టేషన్‌ఘన్‌పూర్: డివిజన్ కేంద్రానికి చెందిన వార్డు మాజీ సభ్యుడు, బీఆర్‌ఎస్ నాయకుడు గట్టు రమేష్ తల్లి రాజమ్మ మృతిచెందగా ఎమ్మెల్యే రాజయ్య శుక్రవారం ఘన్‌పూర్‌లో మృతదేహాన్ని సందర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. మృతదేహంపై పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఆమె మృతిపట్ల ప్రగాఢ సంతాపం తెలిపారు. మండలంలోని శివునిపల్లికి చెందిన తోట రనీష్ రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా యువకుడి మృతదేహాన్ని సందర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆయన వెంట ఘన్‌పూర్ సర్పంచ్ తాటికొండ సురేష్‌కుమార్, ఎంపీటీసీలు సింగపురం దయాకర్, గుర్రం రాజు, నాయకులు తోట సత్యం, గట్టు మనోహర్, బంగ్లా శ్రీను, గట్టు రమేష్ తదితరులున్నారు.

నర్మెట: మండలంలోని ఆగపేటకు చెందిన అప్పాల మల్లేశం గురువారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా ఆదర్శ పొదుపు సంఘం సభ్యులు శుక్రవారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి మరణ విరాళం రూ.15 వేలు, దహన సంస్కారాలకు మరో రూ.5 వేలు కుటుంబ సభ్యులకు అందజేశారు. పరామర్శించిన వారిలో సంఘం అధ్యక్షుడు కోనేటి మల్లేశం, కమిటీ సభ్యులు ఉన్నారు.

రఘునాథపల్లి: మండలంలోని గోవర్ధనగిరిలో రేషన్ డీలర్ ఉల్లి కుమార్ మాతృమూర్తి శాంతమ్మ (71) శుక్రవారం అనారోగ్యంతో మరణించింది. సమాచారం తెలుసుకున్న ఆల్ ఇండియా ప్రొఫెషనల్



స్టేషన్‌ఘన్‌పూర్ : రాజమ్మ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రాజయ్య

కాంగ్రెస్ సభ్యుడు డాక్టర్ బొల్లెపల్లి కృష్ణ పార్టీ నాయకులతో కలిసి గోవర్ధనగిరికి చేరుకొని మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బేతి జయపాల్‌రెడ్డి, సదయ్యగౌడ్, తూటి నరసింహారెడ్డి, అప్పాని సంపత్, కోల శ్రీనివాస్, తిరుపతి, మధుసూదన్‌రెడ్డి, కిషన్, ప్రశాంత్, దేవదాస్ తదితరులు ఉన్నారు.

చిల్పూరు : మండలంలోని లింగంపల్లికి చెందిన మాతంగి రాజేశ్వరి అనారోగ్యంతో మృతి చెందగా ఎమ్మెల్యే రాజయ్య ఆమె కుటుంబ సభ్యులను పరార్శించి రూ.15వేలు ఆర్థికసాయం అందించారు. ఎమ్మెల్యే వెంట సర్పంచ్‌లు రవీందర్, కొంగరి రవి, పోలేపల్లి రంజిత్‌రెడ్డి, బొమ్మిశెట్టి బాలరాజు, గట్టయ్య, వరప్రసాద్, వెన్నం మాధవరెడ్డి, రంగు హరీష, మోతె శ్రీనివాస్, రచ్చ రవీందర్, కొండ కనుకయ్య, మంతెన రాజు ఉన్నారు.

విధులు బాధ్యతగా నిర్వర్తించాలి



సామాజిక తనిఖీలో డీఆర్‌డీఓ రాంరెడ్డి, అధికారులు

చిల్పూరు: ఉపాధి కూలీలతో చేయించే పనుల్లో బాధ్యతగా విధులు నిర్వర్తించాలని డీఆర్డీఓ గూడూరు రాంరెడ్డి అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో శుక్రవారం ఎంపీడీఓ వేణుగోపాల్‌రెడ్డి అధ్యక్షతన ఉపాధి హామీ రెండో విడత సామాజిక తనిఖీ–ప్రజావేదిక నిర్వహించారు. రాంరెడ్డి మాట్లాడుతూ వంద రోజుల పనిదినాల విషయంలో టీఏలు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు సమన్వయంగా ఉంటే ఎలాటి తేడాలు రావన్నారు. అనంతరం పలువురికి జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా.. స్థానిక సర్పంచ్ ఉద్దెమారి రాజ్‌కుమార్ మాట్లాడుతూ.. ట్యాంకర్ నీటి బిల్లులు నేటికీ రాలేదని.. ఎక్కడ తప్పిందం జరిగిందో తెలపాలని కోరగా.. పంచా యతీలకు రావాల్సిన బిల్లులు పెండింగ్ లేవని ఎక్కడ పొరపాటు జరిగిందో తెలుసుకుని త్వరలో వచ్చేలా చేస్తానని రాంరెడ్డి చెప్పారు. సమావేశంలో ఎంపీపీ బొమ్మిశెట్టి సరిత, వైస్ ఎంపీపీ భూక్య సరిత, ఉపాధిహామీ ఏపీఓ మోహన్‌రావు, ఎంపీఓ మధుసూదన్, ఎస్ఆర్‌పీ యాదగిరి, సింగపురం కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

తప్పుడు ప్రచారం మానుకోవాలి

జనగామ రూరల్: కార్మికుల సంక్షేమం కోసం పని చేస్తున్న రాజారెడ్డిపై సీఐటీయూ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారం మానుకోవాలని మార్కెట్ యూనియన్ అధ్యక్షుడు మోతె శ్రీశైలం అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ సీపీఎం పార్టీకి రాజీ నామా చేసి బయటకు వస్తున్న క్రమంలో ఆకుల పెంటయ్య యూనియన్ అధ్యక్షుడుగా చేసి రాజారెడ్డికి బాధ్యతలు అప్పగించారన్నారు.

బాధిత కుటుంబానికి ప్రభుత్వ సాయం

చిల్పూరు : మండలంలోని లింగంపల్లికి చెందిన గీత కార్మికుడు ఈదులకంటి కుమారస్వామి ప్రమాదవశాత్తు తాటిపైనుంచి పడి ఇటీవల మృతి చెందాడు. గీత కార్మిక సంఘం నుంచి రూ. 5 లక్షలు, బీసీ కార్పొరేషన్ నుంచి రూ.25 వేలు ప్రభుత్వం నుంచి చెక్కులు మంజూరయ్యాయి. ఉప సర్పంచ్, కల్లుగీత కార్మిక సంఘం నాయకుడు కంకటి రాజన్న శుక్రవారం మృతుడి భార్య పుష్పలీలకు అందజేశారు.

ప్రభుత్వ ఉద్యోగులకు విరమణ తప్పదు

స్టేషన్‌ఘన్‌పూర్: ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు, ఉద్యోగ విరమణ తప్పదని శివునిపల్లి జెడ్పీఎస్ఎస్ కాంప్లెక్స్ హెచ్‌ఎం కె.ప్రవీణ్‌కుమార్ అన్నారు. మండలంలోని నమిలిగొండ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో అంటెండర్‌గా పనిచేసే దారం వెంకటమ్మ ఉద్యోగ విరమణ సభను పాఠశాల ఆవరణలో శుక్రవారం నిర్వహించారు. పాఠశాల హెచ్‌ఎం కె.రమేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిధిగా హాజరైన కాంప్లెక్స్ హెచ్‌ఎం మాట్లాడారు.

సన్మానం

నర్మెట: చేర్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా మండలంలోని గండిరామారం గ్రామానికి చెందిన బావండ్లపల్లి రాజు నియమితులయ్యారు. కాగా ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ శ్రేణులు మండల కేంద్రంలో శుక్రవారం ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, వైస్ ఎంపీపీ ఆగిరెడ్డి, పార్టీ ఉమ్మడి మండలాల అధ్యక్షుడు పెద్ది రాజిరెడ్డి, మండల శాఖ అధ్యక్షుడు చింతకింది సురేష్, ప్రధాన కార్యదర్శి కంతి రాజలింగం, పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న విద్యార్థి మృతి



రనీష్ (ఫైల్)

స్టేషన్‌ఘన్‌పూర్: స్థానిక రైల్వేస్టేషన్ సమీపంలో పాలకుర్తి రోడ్డులో ఈనెల 28న రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన శివునిపల్లికి చెందిన తోట రనీష్(17) చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందాడు. శివునిపల్లికి చెందిన తోట సోమయ్య కుమారుడు రనీష్ స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ సెకండియర్ చదువుతున్నాడు. ఈనెల 28న స్నేహితులతో కలిసి బైక్‌పై వెళ్తుండగా బైక్ అదుపు తప్పి ప్రమాదానికి గురయ్యారు. తీవ్రంగా గాయపడ్డ రనీష్‌ను చికిత్స నిమిత్తం హన్మకొండకు, అక్కడ నుంచి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ నిమ్స్‌కు తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రాఘవేందర్ తెలిపారు.

శంకుస్థాపన



రఘునాథపల్లి: మండలంలోని ఇబ్రహీంపూర్‌లో దశాబ్దాల కాలం నాటి పీర్ల మసీద్ శిథిలమై కూలిపోగా గ్రామస్తులంతా కలిసి శుక్రవారం మసీద్ పునర్నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు పీర్ల మసీదు నిర్మాణానికి విరాళాలు అందజేసి ఉదారతను చాటుకున్నారు. కార్యక్రమంలో రైతుబంధు మండల సభ్యుడు దొరగొల్ల యాదగిరి, మాజీ సర్పంచ్ కాసర్ల లక్ష్మయ్య, రిటైర్డ్ హెచ్‌ఎం మేకల శంకరయ్య, వార్డు సభ్యులు అశోక్, తదితరులు పాల్గొన్నారు.

జనగర్జనను జయప్రదం చేయండి

దేవరుప్పుల/కొడకండ్ల : ఖమ్మం జిల్లా కేంద్రంలో ఆదివారం తలపెట్టిన పీపుల్స్ మార్చ్ జనగర్జన బహిరంగ సభను జయప్రదం చేయాలని టీపీసీసీ సభ్యుడు డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణనాయక్, జిల్లా కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి నూనెముంతల సోమనర్సయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో కొనసాగుతున్న కేసీఆర్ రాచరికపు పాలనపై అన్ని వర్గాల ప్రజలు తీవ్ర విరక్తితో ఉన్నారన్నారు. ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాల నుంచి పెద్దఎత్తున బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరనున్నారు. పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలివెళ్లి సంపూర్ణ మద్దతు పలుకాలని కోరారు.

గడపగడపకు బీజేపీ

బచ్చన్నపేట : రాష్ట్రంలోని ప్రతి గడప రానున్న రోజుల్లో గులాబీ కాషాయం అవుతుందని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప అన్నారు. శుక్రవారం చేర్యాలలో జరగనున్న మహాజన్ సంపర్క్ అభియాన్ సభకు మండల కేంద్రం నుంచి కార్యకర్తలు వాహనాల్లో భారీగా తరలివెళ్లారు. ముందుగా చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి, అమరవీరుల స్తూపానికి పూల మాలలను వేసి నివాళులర్పించి ర్యాలీ నిర్వహించారు. అనంతరం బీరప్ప మాట్లాడుతూ 26 గ్రామాల నుంచి 500 మంది కార్యకర్తలను తరలించామని అన్నారు. పీఏసీఎస్ వైస్ చైర్మన్ బేజాడి సిద్దులు, దొమ్మాట శ్రీహరిలతో దాదాపు 200 మంది పలు పార్టీల నుంచి హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో చేరారని అన్నారు.

బీజేపీతోనే దేశ పురోగతి సాధ్యం

రఘునాథపల్లి: బీజేపీతోనే దేశ పురోగతి సాధ్యమని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాదాసి వెంకటేశ్ అన్నారు. శుక్రవారం బీజేపీ మండల అధ్యక్షుడు వల్లాల వెంకటేశ్ ఆధ్వర్యంలో మండలంలోని మండలగూడెంలో ఇంటింటికి బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాదాసి మాట్లాడుతూ పేదల సంక్షేమానికి ప్రధాని మోదీ ప్రాధాన్యం ఇస్తున్నారని, తొమ్మిదేళ్లలో చేసిన అభివృద్ధిని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాల కరపత్రాలకు గ్రామస్తులకు అందజేశారు.

పార్టీ బలోపేతమే ధ్యేయంగా పనిచేయాలి

చిల్పూరు: ఎన్నికల వరకు ప్రతి ఒక్కరూ పార్టీ బలోపేతమే ధ్యేయంగా పనిచేయాలని కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు బండిగె ఇందిర అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం నియోజకవర్గ ఇన్‌చార్జ్ సింగపురం ఇందిర ఆదేశాల మేరకు మండల కమిటీలను ఇందిరతో పాటు వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాజీలు ప్రకటించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు గాజుల రజిని, మండల మహిళా అధ్యక్షురాలు కొయ్యడ శోభ, ఉపాధ్యక్షురాలు సుప్రియలను నియమించారు. సమావేశంలో మండల అధ్యక్షుడు గద్దమీది సురేష్, చందన, ప్రవీణ్, నరేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



మండల కమిటీలను ప్రకటిస్తున్న ఇందిర